## గుజరాత్‌లో ఎరువులకు క్యూలో చెప్పలే





అది ప్రధాని మోదీ సొంత రాష్ట్రం. పైగా ఎరువుల తయారీ పరిశ్రమలు ఎక్కువ సంఖ్యలో ఉన్న రాష్ట్రం. అయినా అక్కడ ఎరువుల కొరత రైతుల్ని వేధిస్తున్నది. గుజరాత్‌లో యూరియా కోసం అన్నదాతలు తమ స్లిప్పర్లను, బూట్లను లైన్‌లో ఉంచి మరీ ఎదురుచూస్తున్నారు. కచ్ జిల్లా రాపార్ తాలూకా కేంద్రంలో ఎరువుల కోసం రైతులు ఎండలో రోజుల తరబడి ఎదురుచూస్తున్న ఫొటోలు ట్విట్టర్‌లో వైరల్ అయ్యాయి.

## సమైక్యంలో మనకూ చుక్కలే..



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో ఎరువుల పంపిణీ కేంద్రాల వద్ద రైతుల చెప్పులు బారులు తీరేవి. పంపిణీ కేంద్రాల వద్ద రైతులు ఘర్షణకు దిగడం, ఆందోళనలు ఆనాడు సర్వసాధారణం. ఊరూరా ఈ సమస్య ఉండేది. రైతుల బాధల్ని పట్టించుకున్ననాథుడు లేడు. ప్రతిఏటా ఎరువుల పంపిణీ కేంద్రాల వద్ద రైతులపై లాఠీచార్జీలు జరిగేవి. ఎరువులు కోసం రైతులు ధర్నాలు, నిరసనలు చేయాల్సి వచ్చేది.

## స్వరాష్ట్రంలో రైతన్న మోములో ఆనందమే



ఎరువుల కొరత సమస్యను కేసీఆర్ సర్కార్ ముందుగానే పసిగట్టి అరికట్టింది. పకడ్బందీ ప్రణాళికతో ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నది. 2014 తర్వాత కేంద్రాల వద్ద పరిస్థితి మారింది. నేడు గ్రామగ్రామాన ఎరువుల పంపిణీ జరుగుతున్నది. రాష్ట్రంలో నేడు చెప్పుల బారులు కనుమరుగయ్యాయి. లాఠీచార్జీలు, ధర్నాలు లేవు. పంపిణీ కేంద్రాల వద్ద పోలీసుల మోహరింపు అసలే లేదు.



మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# ప్రధాని రాకతో ఒరిగేదేమీలేదు

- తెలంగాణకు వచ్చి పోవుడు కాదు
- 'పాలమూరు'కు జాతీయ హోదా ఇవ్వు
- ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 30: మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రధాని నరేంద్రమోదీతో ఎలాంటి ప్రయోజనం లేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. వచ్చుడు, పోవుడు కాదని.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే మహబూబ్‌నగర్‌కు మూడుసార్లు వచ్చి.. పెట్టిన చోటే సభలు పెడుతూ మాయమాటలు చెప్పడం మినహా మోదీతో ఎలాంటి ఉపయోగం లేదని మండిపడ్డారు. సభావేదిక నుంచి ఒకవైపు కరివెన, మరో వైపు ఉదండాపూర్, ఇంకోవైపు ఐటీ టవర్, కేసీఆర్ ఎకో అర్బన్ పార్కు వంటివి కన్పిస్తాయని, వాటిని ఒకసారి చూడాలని అన్నారు. సోమవారం 26 వేల ఎకరాల్లో జంగల్ సఫారీని ప్రారంభిస్తామని చెప్పారు. మన్యంకొండ ఆలయ అభివృద్ధి నిమిత్తం నివేదికలను పంపిస్తే రూపాయి కూడా ఇవ్వకుండా తిప్పి పంపిన విషయాన్ని జిల్లావాసులు మర్చిపోరని తెలిపారు. ప్రతి మారుమూల గ్రామానికి తాగునీరు ఇస్తున్నామని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ఒక్క పథకమైనా అమలవుతున్నదా? అని ఆయన ప్రశ్నించారు. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత అనతి కాలంలోనే ఎంతో ప్రగతి సాధించినట్టు చెప్పారు. అత్యధికంగా పన్నులు చెల్లిస్తూ కేంద్రానికి అండగా నిలబడితే.. వారు మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌కు రావడం కాదు.. లక్ష కోట్ల ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను వెంటనే ఆమోదించాలని అన్నారు.

# గుజరాత్‌లో పవర్ హాలిడేలు

- 20 ఏండ్లుగా బీజేపీ ప్రభుత్వమే ఉన్నా విద్యుత్తు కోతలు
- సీఎం కేసీఆర్ చొరవతో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్తు: మంత్రి జగదీశ్‌రెడ్డి



జూనియర్ లైన్‌మెన్‌లకు నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థ సీఎండీ ప్రభాకర్‌రావు, టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ జీ రఘుమారెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో పవర్ హాలిడేలు ప్రకటిస్తారు.. గడిచిన 20 ఏండ్లుగా అక్కడ బీజేపీయే అధికారంలో ఉన్నా ఇప్పటికీ విద్యుత్ కోతలు సర్వసాధారణం అని తెలంగాణ విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని ట్రాన్స్‌కో ఆడిటోరియంలో శనివారం జరిగిన దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థలో కొత్తగా నియమితులైన 1,362 మంది జేఎల్‌ఎంలకు ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ జీ రఘుమారెడ్డితో కలిసి నియామకపత్రాలను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధమైన చర్యలతో రాష్ట్రంలో నిరంతరం నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు సంస్థలో 35,729 మంది జేఎల్‌ఎంను నియమించామని వివరించారు. సీఎండీ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ నూతన జేఎల్‌ఎంలు కష్టపడి పనిచేసి సంస్థకు మంచి పేరు తేవాలని సూచించారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

ONLINE / OFFLINE COACHING (E/M & T/M)
DSC TS AP
SGT, SA (All Sub), PET & TPT
FREE DEMO : 01-10-2023 @ 10:08 AM
HOSTEL FACILITY AVAILABLE
RAMAIAH COMPETITIVE COACHING CENTRE
DILSUKHNAGAR, HYD. 9246 208 422 888 5555 202

MSME-TOOL ROOM, HYDERABAD
(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)
(A Government of India Society, Ministry of MSME)
Balanagar, Hyderabad, PIN - 500 037.
SPOT ADMISSIONS FOR POST DIPLOMA IN TOOL DESIGN
Central Institute of Tool Design, Hyderabad, intends to conduct "Spot Counselling cum Admissions" into Post Diploma in Tool Design (PDTD)

| Sl. No. | Seats Available | Eligibility for Admission | Age Limit | Duration of Study |
|---|---|---|---|---|
| 1 | 43 | Diploma in Mechanical Engineering or Equivalent | 27 years Relaxation up to 5 years for SC/STCandidates. | 1 year (2 Semesters) |

Date : Monday, 09th October, 2023
Registration Timings : 09:30 a.m. to 10:30 a.m.
For details, please contact : 9502405170/040-29561795;
e-mail id : training@citdindia.org
For more information, visit our website: "www.citdindia.org"
Sd/- PRINCIPAL DIRECTOR

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఏదీ?

- ప్రధాని మోదీపై ఎమ్మెల్యే మర్రి ఆగ్రహం



నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): కృష్ణా నీటి వాటా తేల్చరు? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వరు? పాలమూరు అంటే ఎందుకంత చిన్నచూపు? తెలంగాణపై వివక్ష ఎందుకు? అని ప్రధాని నరేంద్ర మోదీని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రశ్నించారు. పదేండ్ల ప్రజాప్రస్థాన యాత్రలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పోతురెడ్డిపల్లిలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇస్తామని గత ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలను మభ్యపెట్టేందుకే పర్యటన అంటూ ఎద్దేవా చేశారు. ఇక్కడి ప్రజలను మోసం చేయాలని చూస్తే పుట్టగతులుండవని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు, సీఎంగా కేసీఆర్‌కే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు.

రెడ్డి జనసంఘం
# 4-1-366, ABIDS, HYDERABAD.
స్కాలర్‌షిప్పులకై దరఖాస్తులు
రెడ్డి జన సంఘం నుండి 2023-2024 సం|| కొరకు స్కాలర్‌షిప్పులు పొందుటకు కాలేజీలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులతోపాటు సివిల్స్ కోచింగ్ విద్యార్థుల (Merit cum Means) నుండి దరఖాస్తులు 01-10-2023 నుండి 31-10-2023 వరకు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారం: www.reddyjanasangham.com Website నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఫోన్: 040-24752986, 7981956543

## సత్తుపల్లి నియోజకవర్గంలో 100% దళితబంధు

- మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలోనూ అమలు

హైదరాబాద్, సెప్టెంబర్30 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు పథకం కింద ఖమ్మం జిల్లాలోని సుమారు 25 వేల నుంచి 30 వేల దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో, అదే జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలోని నూరు శాతం దళిత కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింపజేయనున్నది.

## ఓయూకు ఐఎస్‌వో గుర్తింపు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 30: ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ఠాత్మక ఐఎస్‌వో ధ్రువీకరణను సాధించింది. ఆయా విభాగాల్లో అత్యుత్తమ విధానాలు, కార్యకలాపాలు, మౌలిక వసతులకు ఈ గుర్తింపు లభించింది. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నాలుగు రోజులపాటు రెండు దశల్లో ఈ గుర్తింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. హెచ్‌వైఎం ఎండీ ఆలపాటి శివయ్య నేతృత్వంలోని బృందాలు 53 విభాగాలు, వివిధ పరిశోధనా కేంద్రాలు, కార్యాలయాల్లో విస్తృతంగా పర్యటించి, ఆడిట్ నిర్వహించారు. విద్య, పరిపాలన, పర్యావరణ సుస్థిరత, నాణ్యతా ప్రమాణాల్లో శ్రేష్ఠతను కనబరిచి అంతర్జాతీయ గుర్తింపు దక్కించుకుంది. ఎనర్జీ ఆడిట్-ఐఎస్‌వో 50001:2018, పచ్చదనం, పర్యావరణం ఆడిట్-ఐఎస్‌వో 14001:2015, నాణ్యతా ప్రమాణాలు- ఐఎస్‌వో 9001:2015, అకాడమిక్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఆడిట్, జెండర్ సెన్సిటైజేషన్ విభాగాల్లో ఐఎస్‌వో గుర్తింపు ధ్రువీకరణ సర్టిఫికెట్‌ను ఓయూ అధికారులు హెచ్‌వైఎం ఎండీ నుంచి స్వీకరించారు.

## అందుబాటులోకి అకోలా-సంగారెడ్డి రోడ్డు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): అకోల-సంగారెడ్డి నాలుగు లేన్ల జాతీయ రహదారి-161 అందుబాటులోకి వచ్చింది. రూ. 3,695 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ రోడ్డును గత శుక్రవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. రోడ్డు అందుబాటులోకి రావడంతో మహారాష్ట్ర-తెలంగాణ రాష్ట్రాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది.

# అతి ప్రచారం.. బీజేపీ 'లక్ష'ణం!

- లక్షమందితో సభ అంటూ ప్రతిసారి బిల్డప్
- మోదీ వచ్చినా 15వేలకు మించని జనం
- చిన్న మైదానాల్లో సభ పెట్టి నిండినట్టు సోషల్ మీడియాలో ప్రచారం
- మహబూబ్‌నగర్, నిజామాబాద్‌లో ఇదే ట్రిక్ ప్లే చేసే యత్నం

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రాజకీయ బహిరంగ సభలకు జనం రావాలంటే పార్టీపైనో, నాయకుడిపైనో అభిమానం ఉండాలి. లేదంటే ఆ పార్టీ నాయకుడి వల్ల ఆ ప్రాంతానికి ఏదైనా మైలు జరిగి ఉండాలి. అప్పుడే అభిమానంతో ఆ పార్టీ బహిరంగ సభలకు జనం వస్తారు. కానీ, ఈ విషయంలో బీజేపీ రూటే సపరేటు. తమ సభలకు జనం రాకున్నా సరే.. లక్షలాదిమంది వచ్చారని చెప్పేందుకు ఆ పార్టీ పడే తంటాలు చూస్తే నవ్వు రాకమానదు. సినీ ప్రమోషన్ల తరహాలో తమ బహిరంగ సభలకు హైప్ తెచ్చే ప్రయత్నం చేస్తున్నది. 'మేం లక్ష మందితో సభ నిర్వహిస్తున్నాం' అని పాడిన పాటే పాడుతున్నది. మోదీ వచ్చినా, అమిత్ షా, నడ్డా.. ఇలా ఎంతమంది అగ్ర నేతలు వచ్చినా సభకు వచ్చేది మాత్రం 10-15 వేలకు మించడం లేదు. ఈ విషయం ఆ పార్టీకి కూడా తెలుసు. ఇరుకు ప్రాంగణంలో సభ పెట్టి ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టి తమ సభకు జనం పోటెత్తినట్టు ప్రచారం చేసుకోవడం అలవాటైపోయింది. జాతీయ కార్యవర్గ సమావేశాల అనంతరం జూలై 3న హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరైన ఈ సభకు వచ్చింది 20 వేల లోపే. జాతీయ కార్యవర్గ సమావేశాలు కాబట్టి వారిలో ఎక్కువమంది ఇతర రాష్ట్రాల నేతలే ఉన్నారు. ఖమ్మంలో ఇటీవల జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు 7 వేల మంది మాత్రమే వచ్చినట్టు స్థానిక నేతలు చెబుతున్నారు. వాస్తవానికి ఈ సభ నాలుగైదు నెలల క్రితమే జరగాల్సి ఉండగా చివరికి జనం రారని తెలిసి సభను రద్దు చేశారు. ఆ తర్వాత పలు వాయిదాల అనంతరం చివరికి సభ జరిగినా ఉసూరుమనిపించింది. సభకు వచ్చిన జనాన్ని చూసి రాష్ట్ర నాయకత్వంపై అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ప్రచారం జరిగింది.

### మళ్లీ అదే ప్రచారం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అక్టోబర్ 1న మహబూబ్‌నగర్‌లోని ఐటీఐ మైదానంలో సభ నిర్వహిస్తున్నారు. ఈ మైదానం విస్తీర్ణం దాదాపు 30 ఎకరాలు. ఇందులో హెలిప్యాడ్లు, అధికారిక కార్యక్రమాల ఏర్పాటు, ప్రధాని పాల్గొనే వేదిక వంటివాటికి 12-15 ఎకరాలు వినియోగిస్తున్నారు. ఇక మిగిలింది 15-18 ఎకరాలు మాత్రమే. ఇందులో సగం ప్రాంతంలో మాత్రమే బీజేపీ నేతలు టెంట్లు వేశారు. లక్ష మందిని తరలించి సభ నిర్వహిస్తామని కొన్నాళ్లుగా ప్రచారం చేస్తున్నా.. ఏర్పాట్లు మాత్రం 15వేల మందికి మించి లేవని స్థానిక నేతలే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా బీజేపీ నేతలు జనసమీకరణ చేసినా నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్‌నగర్, కల్వకుర్తి, గద్వాల నుంచి కొంతమేర వచ్చే అవకాశం ఉన్నదని తెలుస్తున్నది. అక్టోబర్ 3న నిజామాబాద్‌లో జరగనున్న బహిరంగసభలో మోదీ పాల్గొంటారు. సభ జరగనున్న గిరిరాజ కాలేజీ మైదానం విస్తీర్ణం దాదాపు 18 ఎకరాలు. వేదిక ఏర్పాట్లు మినహాయిస్తే గరిష్ఠంగా ఈ మైదానంలో పట్టేది 20 వేల మందే. రోడ్డుపై నుంచి చూసేవారిని లెక్కవేసుకున్నా గరిష్ఠంగా 25 వేల మందికి మించి వచ్చే అవకాశం లేదని చెప్తున్నారు. 15వేల మంది వరకు వచ్చినా.. ఇరుకు ప్రాంగణం కాబట్టి వీడియోలు, ఫొటోల్లో బాగానే కనిపిస్తుందని సీనియర్ నేతలు సర్దిచెప్తున్నారట. ఎంపీ ధర్మపురి అర్వింద్ సొంత నియోజకవర్గం కావడంతో జన సమీకరణపై ప్రధానంగా దృష్టిపెట్టారు. అయితే ఇటీవల మండల అధ్యక్షుల మార్పుతో పలువురు కీలక నేతలు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ప్రజల్లో ధర్మపురి అర్వింద్‌పై వ్యతిరేకత పెరిగింది. ఇలాంటి సమయంలో జన సమీకరణ ఎలా చేయాలని నేతలు తలలు పట్టుకుంటున్నారు.

SHADAN GROUP OF INSTITUTIONS
Established by SHADAN EDUCATIONAL SOCIETY
6-2-978, Khairtabad, Hyderabad. Ph: 040-66669914 | 66669913 | 66667272 | 66669931
Fax: 040-66669915 | Website: www.shadan.org
Notification for Admission to M.B.A. & M.C.A Courses under Category 'B' Seats - 2023-24
Applications are invited from Muslim Minority candidates for 30% B-Category Seats for admission into 1st Year of MBA & MCA Courses in the following colleges for the academic year 2023-24.

| Sl. No. | Name of the College | Course | 'A' Category Seats | 'B' Category Seats |
|---|---|---|---|---|
| 1 | Shadan Institute of Management Studies for Girls Khairatabad, Hyderabad. www.girls.shadanmba.in | M.B.A. | 126 | 54 |
| 2 | Shadan Institute of Management Studies for Boys Khairatabad, Hyderabad. www.boys.shadanmba.in | M.B.A. | 84 | 36 |
| 3 | Shadan Institute of Computer Studies for Girls Khairatabad, Hyderabad. www.shadanmca.com | M.B.A. | 84 | 36 |
| 4 | Shadan Institute of Computer Studies for Girls Khairatabad, Hyderabad. www.shadanmca.com | M.C.A. | 21 | 09 |
| 5 | Shadan Institute of Computer Studies for Boys Khairatabad, Hyd. http://boys.shadanmca.com | M.B.A. | 84 | 36 |
| 6 | Shadan Institute of Computer Studies for Boys Khairatabad, Hyd. http://boys.shadanmca.com | M.C.A. | 21 | 09 |
| 7 | Shadan Women's College of Engineering & Tech., Khairtabad, Hyd. Website: www.swcet.in | M.B.A. | 42 | 18 |
| 8 | Shadan College of Engineering & Technology, Peerancheru, Hyderabad. Website: www.scet.in | M.B.A. | 42 | 18 |

Filled in application along with copies of relevant certificates and a registration fee of Rs.500/- in cash (Non-refundable), should be submitted in person on any working day between 11:00 a.m. to 4:00 p.m. or sent by post on or before 07-10-2023. The eligibility of admission under Category 'B' will be as per the Govt. Orders and Guidelines of Competent Authority. Tuition Fee fixed by TAFRC. The merit list of eligible applicants and schedule of admission will be displayed on the website and notice board of the college.




### ప్రధాని పర్యటనపై పోస్టర్ల కలకలం

మోదీ పర్యటనపై హైదరాబాద్‌లో వెలిసిన పోస్టర్లు కలకలం సృష్టిస్తున్నాయి. ఆదివారం ప్రధాని మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించనున్నారు. 'తెలంగాణ పుట్టుకను పదే పదే అవమానించిన నీకు తెలంగాణలో పర్యటించే నైతిక హక్కు లేదు.. బిడ్డను బతికించడం కోసం తల్లిని చంపారు.' అంటూ తెలంగాణపై పార్లమెంట్ సాక్షిగా మోదీ చేసిన వ్యాఖ్యలను తేదీలతో సహా పేర్కొన్నారు. మోదీకి రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదంటూ పోస్టర్లలో పేర్కొన్నారు.

– హైదరాబాద్ సిటీబ్యూరో

# రూ.154 కోట్లతో రోడ్ల అభివృద్ధి

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రోడ్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఆర్డీఎఫ్) స్కీమ్ కింద రాష్ట్రంలోని వివిధ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.153.9 కోట్లు మంజూరు చేసింది. వివిధ జిల్లాల్లోని ముఖ్యమైన రోడ్లను అభివృద్ధి చేయాలన్న స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదన మేరకు రోడ్లు, భవనాల శాఖ అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపడంతో ఈ నిధులు మంజూరయ్యాయి. వీటితో పలు సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేయడంతోపాటు మరి కొన్ని రోడ్లను విస్తరించనున్నారు. ఇందుకోసం త్వరలో టెండర్ల ప్రక్రియ చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**అభివృద్ధి చేయనున్న రోడ్ల అంచనా వ్యయం**

- నిజామాబాద్ జిల్లాలో వేల్పూర్-అంక్సాపూర్ సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్‌గా మార్చేందుకు రూ.8.10 రూ.కోట్లు.
- బాల్కొండ నియోజకవర్గంలో 10 రోడ్లకు రూ.60.65 కోట్లు.
- జగిత్యాల జిల్లాలో కథలాపూర్-దుంపేట రోడ్ విస్తరణకు రూ.6 కోట్లు.
- సిద్దిపేట జిల్లాలో రాగోపాల్‌పేట-ఇబ్రహీంనగర్ వయా గోనెపల్లి రోడ్డుకు రూ.14.50 కోట్లు, కిస్టాసాగర్-సిద్దిపేట రోడ్డుకు రూ.3.65 కోట్లు.
- ఏఆర్ సబ్-హెడ్‌క్వార్టర్స్-కరీంనగర్ జిల్లా సరిహద్దు రోడ్డుకు రూ.12.50 కోట్లు.
- మహబూబ్‌నగర్-నల్లగొండ రోడ్డుపై హెచ్‌ఎల్ బ్రిడ్జి పునర్నిర్మాణం, సీసీ పేవ్‌మెంట్‌కు రూ.12.40 కోట్లు.
- మహబూబ్‌నగర్‌లోని గుండ్యాల్ స్టేజ్-కొమిరెడ్డిపల్లి వయా షేక్‌పల్లి రోడ్డుకు రూ.10 కోట్లు.
- తుంగతుర్తి నియోజకవర్గంలో జాజిరెడ్డిగూడెం-మనపురం తండా పీడబ్ల్యూడీ రోడ్డుకు రూ.3 కోట్లు.
- జుక్కల్ నియోజకవర్గంలో ఎస్ఎన్ఏ రోడ్డు-బోర్గి తంతా వయా శివపూర్ రోడ్డుకు రూ.6 కోట్లు.
- ముధోల్ నియోజకవర్గంలో బాసర-ఆబాదీ రోడ్డు వయా పోలీస్ స్టేషన్ రోడ్డుకు రూ.4.50 కోట్లు.
- ఆదిలాబాద్ జిల్లా బోథ్-నిగ్నీ-కైలాశ్ టేక్డి రోడ్డుకు రూ.12.60 కోట్లు.

IHM Institute of Hotel Management Hyderabad
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కేటరింగ్ టెక్నాలజీ & అప్లైడ్ న్యూట్రిషన్
(పర్యాటక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం పరిధిలోని ఒక స్వయం ప్రతిపత్తి సంస్థ)
NCHMCT
F-Row, D.D. Colony, Vidyanagar, Hyd-500007 (T.G.) Ph: 040 – 2742 7569, Mob: 8374787988
e-mail: ihmhyd.principal@gmail.com; Website: www.ihmhyd.org

IHM హైదరాబాద్ సాధించిన మరో ఘనత





సెప్టెంబర్ 27, 2023న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని అద్భుతమైన ఉత్సవాల నడుమ IHM హైదరాబాద్‌కు గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్ గారి ద్వారా ''ఉత్తమ సంస్థ'' విభాగంలో ప్రతిష్టాత్మక తెలంగాణ రాష్ట్ర పర్యాటక అవార్డు అందించబడింది. ఈ గుర్తింపు ఆతిధ్య విద్య రంగంలో శ్రేష్ఠత కోసం కఠోర సాధనకు నిదర్శనంగా నిలుస్తుంది.
ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని మా ప్రిన్సిపాల్ శ్రీ సంజయ్ కుమార్ ఠాకూర్ తెలంగాణలో ఇన్‌బౌండ్ మరియు డొమెస్టిక్ టూరిజం : డిమాండ్ అండ్ సప్లైపై ప్యానల్ చర్చకు పరిశీలకునిగా వుండే గౌరవాన్ని పొందారు. హైదరాబాద్‌కు చెందిన ప్రయాణం మరియు పర్యాటక పరిశ్రమ మేధావులతో కూడిన ప్యానల్ ప్రస్తావించిన అంశంపై చర్చించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ సంజయ్ కుమార్ ఠాకూర్ రచించిన ''హై-ఇంపాక్ట్ కమ్యూనికేషన్''పుస్తకావిష్కరణ నిర్వహించింది. తెలంగాణ పురోగతిని తెలియజేస్తూ, గౌరవనీయ ప్రిన్సిపాల్ శ్రీ సంజయ్ కె. ఠాకూర్ మరియు IHM హైదరాబాద్ ఫ్యాకల్టీ ఎల్. రాజేష్, సుమన్ కుమార్ మరియు శాంతను జైన్‌లు సంకలనం చేసిన పరిశోధనా పత్రాల సంకలనాన్ని కూడా హైదరాబాద్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలలో విడుదల చేసారు.